W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
3-12-2025



02

## ఎంపీలు వద్దిరాజు రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,రాజ్యసభలో వారి సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు చైర్మన్ సీ.పీ.రాధాకృష్ణన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఖమ్మం అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం

- రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు శూన్యం
- ప్రతి పంచాయతీలో ప్రాతినిధ్యమే బిజెపి లక్ష్యం
- భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఇన్చార్జి మహిపాల్ రెడ్డి
- కాంగ్రెస్ బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నం
- పోటీ చేసే అభ్యర్థులకు బీజేపీ భరోసా
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్‌పై బిజెపి నేతలు ఫైర్

03



03

## పాలేరులో కాంగ్రెస్ జోరు

గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల నుంచి ఇరవై కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో మంగళవారం చేరాయి. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి.

### దేశానికే తలమానికం

# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ



### యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు ఇస్తా
### విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత
### ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం
### యూనివర్సిటీ ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం మహా

ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే తనకు ఎంతో అభిమా నం అని ఆ జిల్లా అభివృద్ధికి తాను శక్తివంచలు లేకుండా కృషి చేస్తానని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ పరిధిలోని ఉన్న కాకతీ య యూని వర్సిటీ ఆవరణలో కొత్తగా ఏర్పాటు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివ ర్సిటీని మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే తల మానికం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అని పేర్కొన్నారు.

03



# ఖమ్మం అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం

- రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు శూన్యం
- ప్రతి పంచాయతీలో ప్రాతినిధ్యమే బిజెపి లక్ష్యం
- భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఇన్చార్జి బద్దం మహిపాల్ రెడ్డి
- కాంగ్రెస్ బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నం
- పోటీ చేసే అభ్యర్థులకు బీజేపీ భరోసా
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ పై బిజెపి నేతలు ఫైర్




**ఖమ్మం, మహా:** రాష్ట్రం జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు, పథకాల ద్వారానే జరుగుతోందని బీజేపీ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బద్దం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మోదీ సంక్షేమ పథకాలను చూసే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతోందని, సుమారు 75% గ్రామాలు కేంద్రం సహాయంతోనే అభివృద్ధి చెందాయని అన్నారు. మంగళవారం నాడు జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వర అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులను కేటాయించినప్పటికీ, వారి పదవులను నిలుపుకోవడానికి, గ్రూప్ రాజకీయాలను కట్టడి చేయడానికి తప్ప, ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఇచ్చిన నిధులు శూన్యం అని నాయకులు తీవ్రంగా విమర్శించారు. చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సోదరులను రిజర్వేషన్ల విషయంలో మోసం చేసిందని బీజేపీ ఆరోపించింది. రాష్ట్ర స్థాయిలో 42% రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి, దానిని నిలబెట్టుకోలేని స్థితిలో ఉందని, అందుకే ఎన్నికలు పెట్టడానికి భయపడిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో బీసీలకు కేవలం 11.9% రిజర్వేషన్ మాత్రమే కల్పించిందని, ఇది అధికారిక లెక్కల ప్రకారం బీసీలను ఎంతగా మోసం చేశారో తెలియజేస్తోందని విమర్శించారు. చట్టబద్ధంగా ఇవ్వాల్సిన రిజర్వేషన్లను కూడా ఇవ్వకపోగా, కనీసం జనరల్ స్థానాల్లోనూ బీసీ సోదరులకు అవకాశం ఇవ్వకుండా అణగదొక్కుతున్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ బలవంతపు ఏకగ్రీవాలకు ప్రయత్నించడం, ప్రత్యర్థులను బెదిరించడం వంటి అప్రజాస్వామిక పద్ధతులు అవలంబిస్తోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఏకగ్రీవాల కోసం డబ్బు ఇవ్వడం లేదా ప్రత్యర్థులను బెదిరించడం వంటి చర్యలకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని, అభ్యర్థులు లొంగకపోతే వారి కుటుంబ సభ్యులను కూడా వేధిస్తున్నారనే ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో పడటానికి లేదా తాము మంత్రులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరి బెదిరింపులకూ, ఒత్తిళ్ళకూ భయపడాల్సిన అవసరం లేదని భారతీయ జనతా పార్టీ తరపున నాయకులు భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోటీ చేసే హక్కు, స్వేచ్ఛ అందరికీ ఉందని స్పష్టం చేశారు. నామినేషన్ల విషయంలో ఎక్కడైనా సమస్య ఎదురైతే, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభ్యర్థులకు అండగా నిలబడి, అన్ని విధాలా సహకరిస్తారని హామీ ఇచ్చారు. అభ్యర్థులందరూ ధైర్యంగా పోటీ చేస్తే, ప్రజలే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తారని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో బీజేపీ క్రియాశీలకంగా పాల్గొంటోందని నేతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో భారతీయ జనతా పార్టీకి ప్రాతినిధ్యం ఉండే విధంగా వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేసి, మూడు అంచెల వ్యవస్థలో ముందుకు వెళ్తున్నామని వివరించారు. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, తమ అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయని వెల్లడించారు. కొన్నిచోట్ల మిత్రపక్షాలతో కలిసి పోటీకి దిగుతున్నట్లు కూడా తెలిపారు. క్షేత్ర స్థాయిలో ప్రజలంతా బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారని, అవినీతి రహిత పాలన అందించే సత్తా బీజేపీకే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని నేతలు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించలేని దుస్థితి ఏర్పడిందని, దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రభుత్వం గతంలో ఎన్నికలను వాయిదా వేస్తూ వచ్చిందని, ఇప్పుడు తప్పించుకోలేక నిర్వహించడంపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, నాయకులు సన్నీ ఉదయ ప్రతాప్, వక్క లంక సుబ్రహ్మణ్యం , మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దొంగల సత్యనారాయణ, శీలం పాపారావు, రవి రాథోడ్ , వీరల్లి రాజేష్ ,సుదర్శన్ మిశ్రా ,దొడ్డ అరుణ, నెల్లూరి బెనర్జీ , రజినీ రెడ్డి, సురేందర్ రెడ్డి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామ పంచాయతీలపై గిరిజనేతరుల కుట్ర

**ఆదివాసి నాయకుల డిమాండ్**



**జూలూరుపాడు, మహా:** రాజకీయ లబ్ధి కోసం ఆదివాసి గ్రామ పంచాయతీల పై గిరిజనేతరులు కుట్రలు చేస్తున్నారని జై ఆదివాసి యువశక్తి నాయకులు కాలం నరసింహారావు, ఇరప రామారావు, వాడే నరసింహారావులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో ఆదివాసి ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 1950 నాటినుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జూలూరుపాడు, గౌరారం, సాప్రాలపల్లి గ్రామపంచాయతీలు షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించబడిందని వారు తెలిపారు. ఏజెన్సీ చట్టాలు, హక్కుల ప్రకారం ఈ ప్రాంతంలో గిరిజనులకే రిజర్వేషన్ అర్హతను భారత రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. కానీ గిరిజనేతరులు తమ రాజకీయ లబ్దికోసం షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసి గ్రామాలలో సర్పంచ్ ఎన్నికను ఆపుటకు తప్పుడు సమాచారంతో ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించి ఇంటీరియం ఆర్డర్ తేవడం బాధాకరమన్నారు. ఇది ముమ్మాటికి గిరిజన హక్కులను కాలరాసే కుట్రగా ఆదివాసీలంతా చూడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు కల్పించిన చట్టాలను, అక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నత న్యాయస్థానాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని వారు గుర్తు చేశారు. కావున ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, తెలంగాణ హైకోర్టు నందు కౌంటర్ దాఖలు చేసి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జూలూరుపాడు, గౌరారం, సాప్రాలపల్లి పంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలు గిరిజన అభ్యర్దుల రిజర్వేషన్ ప్రకారమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తి రమేష్, ఈసం రాము, గడిగా లెనిన్, ముక్తి వెంకటేశ్వర్లు, ఈసం బుచ్చి రాములు, జారే సాయి, పద్దం సుగుణ, జారే కృష్ణవేణి, తాటి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలు వద్దిరాజు రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు



**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,రాజ్యసభలో వారి సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు చైర్మన్ సీ.పీ.రాధాకృష్ణన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఉప రాష్ట్రపతిగా ఉన్న వారే రాజ్యసభ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తారన్న విషయం తెలిసిందే.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన సందర్భంగా ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంగళవారం చైర్మన్ ఛాంబర్ లో రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో.. సిపిఎం, బంజారా నేతల ముందస్తు అరెస్టు

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మణుగూరులో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రాకకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మణుగూరు పోలీసులు సిపిఎం, దాని అనుబంధంగా పనిచేస్తున్న సంఘాల నాయకులను, బంజారా సంఘాల నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, నయనారపు నాగేశ్వరరావు, సేవాలాల్ సేన అధ్యక్షులు గుగులోత్ రవి నాయక్, మహిళా ఉపాధ్యక్షురాలు గుగులోత్ కవితలను పోలీసులు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అక్రమ అరెస్టులపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు మాట్లాడుతూ%శ% ఎన్ని ముందస్తు అరెస్టులు చేసినా బంజారా జాతి అభివృద్ధి కోసం మా పోరాటం ఆగదు. ప్రభుత్వ ఒత్తిడులతో మమ్మల్ని భయపెట్టలేరు అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు ముందు పోలీసులు ఇలాంటి చర్యలు చేపట్టడం పై స్థానికంగా చర్చలు సాగుతున్నాయి.

## పాలేరులో కాంగ్రెస్ జోరు...



**కూసుమంచి, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల నుంచి ఇరవై కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో మంగళవారం చేరాయి. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి. బోడా వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిన వారిలో భూక్యా బాస్ నాయక్, భూక్యా మోతిలాల్, సీతల అనంతరాములు, సీతల వీరన్న, సీతల నాగరాజు, సీతల శంకర్, భూక్యా బాస్, తేజావత్ శివ, తేజావత్ సురేష్ తదితరులు ఉన్నారు. వీరికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. దేవిధంగా కూసుమంచి మండలం మంగళితండా నుంచి కూడా బీఆర్ఎస్‌కు చెందిన ఉప సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ సహా మరో పది కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొన్నారు. తేజావత్ సుబాస్, తేజావత్ నరేష్, బానోత్ శ్రీను, తేజావత్ శోభన్, తేజావత్ కృష్ణ, తేజావత్ గోపి, బానోతు సింహాద్రి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కూడా క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.

## డిజిటల్ అరెస్ట్.. బెదిరింపులకు నమ్మొద్దు



**ఖమ్మం, మహా:** డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రంలో 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపిలను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు.

# దేశానికే తలమానికం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

## యూనివర్సిటీ పూర్తిస్థాయి నిర్మాణానికి నిధులు ఇస్తా

- విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత
- ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం
- యూనివర్సిటీ ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అంటే తనకు ఎంతో అభిమానం అని ఆ జిల్లా అభివృద్ధికి తాను శక్తివంచలు లేకుండా కృషి చేస్తానని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ పరిధిలోని ఉన్న కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో కొత్తగా ఏర్పాటు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికే తలమానికం ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అని పేర్కొన్నారు. యూనివర్సిటీని పూర్తిస్థాయిలో నిర్మించేందుకు కావలసిన నిధులు ఇస్తానని స్పష్టం చేశారు. యూనివర్సిటీ వల్ల అనేక కొత్త కోర్సులు ప్రారంభమవుతాయని తెలిపారు. ముఖ్యంగా భూమిలో ఉన్న కనిజ సంపదతో పాటు ఇతర సంపదపై పరిశోధన చేసే విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనిచేస్తుందన్నారు. భూగర్భంలో ఉన్న నిక్షేపాలను కూడా కనుగొనవచ్చు అని వివరించారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. వ్యవసాయం కావాల్సిన ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేస్తామని సీఎం చెప్పారు. కెసిఆర్ హయాంలో అనేక ప్రాజెక్టులు నీరుగారిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టుల వివరాలను సేకరించి వాటిని పూర్తి చేసేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..**

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టిన యూనివర్సిటీని ఆయన స్థాయిలోనే ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని అన్నారు. ఈరోజు భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేస్తాం అందుబాటులోకి తీసుకువస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. హెల్త్ సైన్స్ యూనివర్సిటీ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ పెద్ద కార్యక్రమం అని అన్నారు. పూర్తిస్థాయి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదని అన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమిలోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే అద్భుత కార్యక్రమానికి, అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూమి పూజ చేసి పనులు మొదలుపెట్టామని తెలిపారు. యూనివర్సిటీ దేశానికి తలమానికం, అత్యున్నత యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

**యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం సంతోషంగా ఉంది: మంత్రి తుమ్మల**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగా ఏర్పాటైన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తన హయాంలో యూనివర్సిటీ అభివృద్ధి జరగడం మరింత ఆనందంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. భద్రాద్రి జిల్లాకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు నిధులు కూడా ఇస్తారని చెప్పడం గొప్ప విషయం అన్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అన్ని వర్గాల విద్యార్థులకు ఎంతో వరమని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా విద్యార్థులు శాస్త్రవేత్తలుగా కూడా తయారు కావచ్చు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. భద్రాద్రి జిల్లాకు ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకటి శ్రీహరి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని పాల్గొన్నారు.



# సీఎం రాక ఆలస్యం..
# జనం బేజారు

## ఆకలికి దాహానికి తల్లడిల్లిపోయిన మహిళలు

- నిరసించిపోయి వెనుదిరిగిన ప్రజలు
- సీఎం రాక సమయం మధ్యాహ్నం 2 గంటలకు 45 నిమిషాల షెడ్యూల్
- 4.30 కావచ్చునా సభకు చేరుకొని సీఎం రేవంత్ రెడ్డి
- ప్రభుత్వం తీరు, సౌకర్యాలపై ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ సమీపంలో ఉన్న కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో కొత్తగా ఏర్పాటు అయిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రాక సందర్భంగా కాలేజీ ఆవరణలో సభ ఏర్పాట్లను చేశారు. ఈ సభకు విద్యార్థిని విద్యార్థులను డ్వాక్రా సంఘాల మహిళలను ఇతర కుటుంబ సభ్యుల మహిళలు భారీగా తరలించారు. మధ్యాహ్నం 2 గంటలకు 45 నిమిషాలకు సీఎం వస్తారని అధికారులు ప్రకటించారు. అయితే ఈ సమయానికి ముందే ప్రజలను బస్సుల్లో తరలించడం వల్ల మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత అందరికీ ఆకలి సమయం కావడంతో తల్లడిల్లిపోయారు. ఆకలి తట్టుకోలేక కొందరు మంచినీటితో ఆకలిని తీర్చుకోగా మరికొందరు సభా ప్రాంగణం నుండి ఇంటిదారి పట్టారు. సమయం రెండు దాటిపోయి 4.30 కావస్తున్న సీఎం మాత్రం సభా ప్రాంగానికి రాకపోవడంతో ఇంకొందరు ఇంటిదారి పట్టారు. సీఎం రేవంత్ రెడ్డి రాక ఆలస్యం కావడంతో అనేకమంది మహిళలు నిరసించిపోయి అగ్ర ఆవేశాలు వ్యక్తం చేశారు. పాల్వంచ నవభారత్ పరిధిలో ఉన్న ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సభ ఉంటుందని విద్యార్థులు మహిళలు తరలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు కింది స్థాయికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అధికారుల ఆదేశాల మేరకు ఉదయం 9 నుంచి ప్రజలను సభకు తరలించే విధంగా ఏర్పాట్లు చేశారు. వారంతా సభా ప్రాణానికి చేరుకోగా మధ్యాహ్నం 1 గంట కావడంతో వారిలో ఆకలి మొదలైంది. కనీసం తినడానికి బిస్కెట్లు ఆహారం లేదని కొందరు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలి పని వదులుకొని స్వయంగా సభకు వస్తే ఆహారం కూడా పెట్టరా..? అంటూ ప్రశ్నించారు. సీఎం వస్తున్నారని కొత్తగూడెం పట్టణంతోపాటు చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, రామవరం, రుద్రంపూర్, శ్రీ ఇంక్లైన్, పాల్వంచ, పాల్వంచ రూరల్, నవభారత్, ఇల్లందు, భద్రాచలం తదితర ప్రాంతాల నుండి ప్రజలు మహిళలు సభకు చేరుకున్నారు. సమయం గడిచిపోతున్న సీఎం రాక ఆలస్యం కావడంతో ఆకలి ఉక్కపోతను తట్టుకోలేక అనేకమంది కాలినడకన నడుచుకుంటూ మెయిన్ రోడ్ ఎక్కి ఇంటిదారి పట్టారు. ఏది ఏమైనా సీఎం రాక ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేసి ప్రభుత్వంపై సౌకర్యాల తీరుపై మండిపడ్డారు.



## సింగరేణి ఆధ్వర్యంలో.. దివ్యాంగులకు క్రీడా పోటీలు

**మణుగూరు, మహా:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం-2025 సందర్భంగా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం క్రీడా పోటీలను డిసెంబర్ 3వ తేదీ ఉదయం పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగ బాలబాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, వారికి సామాజిక అంగీకారం మరియు ప్రోత్సాహం అందించేందుకు ఈ పోటీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానసిక వికలాంగులు మరియు శారీరక వికలాంగులకు అనుగుణంగా రన్నింగ్ రేస్, బాల్ త్రో, లాంగ్ జంప్ వంటి సులభమైన, ఆసక్తికరమైన క్రీడలను నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీల్లో గెలిచిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు, మణుగూరు ప్రాంతంలోని దివ్యాంగుల పాఠశాలల విద్యార్థులు, అలాగే ఇతర దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం దివ్యాంగుల ఆత్మస్థైర్యానికి, సామాజిక చైతన్యానికి దోహదం చేస్తుందన్నారు. ఈ క్రీడ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ బండి ప్రదీప్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కె జనార్దన్, ఏరియా పర్సొనల్ మేనేజర్ వి రవికుమార్, వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ సునీల్, స్పోర్ట్స్ ఇన్‌చార్జి ఎన్ రాజేష్, అలాగే మణుగూరు టౌన్‌కు చెందిన దివ్యాంగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు ఎస్ అనిల్, కవిత తులజలు పాల్గొననున్నారు.

## నిబంధనల మేరకు అత్యధిక పరిహారం



**ఖమ్మం,మహా:** సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం ఇవ్వడానికి చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ పరిహారం నిర్ధారణ కు సంబంధిత రైతులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజ్ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు.

## కొత్తవెంకటగిరి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా వెంకటేశ్వరరావు



**తల్లాడ,మహా:** తల్లాడ మండలంలోని కొత్త వెంకటగిరి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీవెల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉండేందుకు సిద్ధమయ్యారు. ఆయన గత 35 ఏళ్లుగా సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు. నీటి సంఘం డైరెక్టర్ గా కూడా పనిచేశారు. కాంగ్రెసులో ఎంతో అనుభవం ఉండటంతో ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపారు. ఈ ఎన్నికల్లో పంచాయతీ జనరల్ కు రావడంతో ఆయన సర్పంచిగా పోటీ చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ గ్రామంలో కార్యక్రమాలు చేపడు తుండటం ఆయనకు కలిసి వచ్చే అంశం. స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తికి నమ్మకస్తుడిగా, ముఖ్య అనుచరుడుగా, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్యకు కూడా సోదరుడు కావడంతోపాటు వారికి ముఖ్య అనుచరుడుగా ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సర్పంచిగా పోటీ చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆయన అభ్యర్థిగా ఉంటే గెలుపు సునాయాసం అవుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ నెల మూడో తేదీన నామినేషన్ కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## నేడు మణుగూరులో ఎన్నికల పీఓల శిక్షణ



**మణుగూరు, మహా:** మణుగూరు మండలం గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల ప్రెసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం బుధవారం పట్టణంలోని కిన్నెర కళ్యాణ మండపంలో నిర్వహించ పడుతుందని అసిస్టెంట్ ఎన్నికల అధికారి, ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు.. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక్క సెషన్‌గా జరిగే ఈ శిక్షణలో పాఠశాలలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత, నిబద్ధతను పెంపొందించడానికి ఈ శిక్షణ ప్రాధాన్యతను కలిగి ఉందని అధికారులు పేర్కొన్నారు.



## ముగిసిన నామినేషన్ల పర్వం

**నేలకొండపల్లి, మహా:** పంచాయతీ ఎన్నికల కు సంబంధించిన నామినేషన్ల పర్వం మంగళవారం తో ముగిసింది. మండలం లోని మోటాపురం, నాచేపల్లి, నేలకొండపల్లి, కోరట్లగూడెం తదితర గ్రామాలలో పోటీ పోటీగా నామినేషన్ల దాఖలు చేశారు. పలు పంచాయతీలలో వార్డు సభ్యుల స్థానాలకు సైతం పోటీ త్రీవంగా ఉంది. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో కాంగ్రెస్ తరుపున విద్యావంతురాలు పుసుపులేటి శ్రీలత బరిలో ఉన్నారు. మండలం లో పలు గ్రామాలలో విద్యావంతులు స్థానిక పోరులో నిలిచారు. మండలం లోని పలు గ్రామ పంచాయతీ లను ఏకగ్రీవం చేసేందుకు ఆయా స్థానిక నాయకులు మంతనాలు నిర్వహిస్తున్నారు. మండలం లోని కోనాయిగూడెం, మంగాపురతండా, నేలకొండపల్లి తదితర గ్రామాలలో రాత్రి వరకు నామినేషన్ లు దాఖలు చేశారు. మండలం లోని మోటాపురం, కోరట్లగూడెం, అమ్మగూడెం తదితర చోట్ల కూటమి అభ్యర్థులు నామినేషన్ లు వేశారు.

## ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు ఆఫ్ లైన్ టెండర్ల ఆహ్వానం

**ఖమ్మం,మహా:** ఎక్స్ రే మెషిన్ కొనుగోలుకు జిల్లా కలెక్టర్ ఆఫ్ లైన్ టెండర్లకు ఆమోదం తెలిపారని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. డి. రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అధీకృత విక్రేతలు షార్ట్ టెండర్ ను సీల్డ్ కవర్ లో కలెక్టరేట్, వివి పాలెం, ఖమ్మం నందు గల మొదటి అంతస్తు, ఎఫ్1, రూం నెంబర్ 1 లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ నుండి 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు సమర్పించాలని, తక్కువ ధర సూచించిన ఏజెన్సీకి ఈ నెల 10వ తేదీ మ. 2.00 గంటలకు టెండర్ ఫైనల్ చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి అన్నారు. షార్ట్ టెండర్లో పాల్గొనే వారు ఇఎండి యాభై వేల రూపాయలు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ఖమ్మం పేరున డిడి ద్వారా చెల్లించాలని అన్నారు. ఎక్స్ రే మిషన్ పూర్తి సాంకేతిక స్పెసిఫికేషన్ కొరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పేర్కొన్నారు.

## విద్యాసంస్థల అధ్యక్షులుగా యర్రా సాయి ప్రవీణ్



**కారేపల్లి, మహా:** ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల సింగరేణి డివిజన్ కార్యదర్శిగా కారేపల్లి కి లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ యర్రా సాయి ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం లిటిల్ స్టార్ స్కూల్‌లో జరిగిన సమావేశం జరిగింది. ఈసమావేశంలో ప్రయివేట్ గుర్తింపు పొందిన పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా గుర్తింపు పొందిన విద్యాసంస్థల అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ నిరుద్యోగులు ఉండి ఉపాధి అవకాశాలతో పాటు నాణ్యమైన విద్య అందిస్తున్నామని తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకవెల్లి పరిష్కరించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో విద్వాన్ హైస్కూల్ కరస్పాండెంట్ జేమ్స్ చాకో, మాంటిస్సోరి కరస్పాండెంట్ మినీ జోజో, భాగ్యనగర్ స్కూల్ కరస్పాండెంట్ అరండకల్ మహేష్, కేవీ విద్యాలయం కరస్పాండెంట్ వాంకుడోత్ కోటేశ్వరరావు, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు, సరస్వతి స్కూల్ కరస్పాండెంట్ శేషు కూమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)నే గెలిపించాలి



**కారేపల్లి, మహా:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థులనే గెలిపించాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. మంగళవారం కారేపల్లిలో మండల కమిటీ, ముఖ్య కార్యకర్త సమావేశం కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ స్థానికం ఏ సమస్య వచ్చినా సీపీఐ(ఎం) నాయకత్వం ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పోడు భూములు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) తోనే పేదలకు ప్రభుత్వ పథకాలు, పారదర్శక సాధ్యమని గతంలో నిరూపితం చేసిందన్నారు. పైరవీకారులకు పెత్తనం ఇస్తే గ్రామాల్లో కయ్యాలు పెట్టటం జేబులు నింపుకోవటం చేస్తారని ప్రజలు దానిని గుర్తెరిగి అందరికి అందుబాటులో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సింగరేణి మండలంలో సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న గ్రామపంచాయతీలకు అభ్యర్థులను ప్రకటించారు. బాజుమల్లాయిగూడెంకు బచ్చల స్వర్ణలత, పాటిమీదిగుంపు సూరబాక ధనమ్మ, చీమలపాడు అజ్మీర జ్యోతి, బోటితండా బానోత్ కిషన్, ఎర్రబోడు వజ్జా లక్ష్మి, గాదెపాడు భూక్యా లక్ష్మన్, కోమట్లగూడెం ఈసం లక్ష్మి, విశ్వనాధపల్లి బానోత్ రవి, సింగరేణి ఇల్లంగి పిచ్చయ్య, ఉసిరికాయలపల్లి బానోత్ సరోజిని, మాధారం భూక్య రజని లను సర్పంచ్ అభ్యర్థులుగా నిలుపుతున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండ బోయిన నాగేశ్వరరావు మండల కార్యదర్శి కే.నరేంద్రలు తెలిపారు. బలం ఉన్న జీపీలలో అభ్యర్థులను నిలపటం, భావసారూప్యతగల పార్టీలకు మద్దతు ఇవ్వటం జరుగు తుందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐప(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, నాయకులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి పాల్గన్నారు.

# విద్యార్థుల నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషితోడైతే అద్భుత విజయాలు



**ఖమ్మం,మహా:** ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశు భ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంపు చేయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అత్యున్నత ప్రమాణాలను సాధించి, జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న ఆదర్శ పాఠశాలగా ఎదిగి, జిల్లా విద్యా అభివృద్ధి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని



**ఖమ్మం,మహా:** రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, దాఖలైన నామినేషన్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, శాంతి భద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఖమ్మం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్గడే కాళీచరణ్ సుదామ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నట్లు, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు మొదటి రాండమైజేషన్ పూర్తి చేశామని, రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ స్ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ఎస్ టి టీములు పనిచేస్తున్నా యన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దిక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, సిపిఓ శ్రీనివాస్, డిసిఓ గంగాధర్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా మొద్దులగూడెం కాంగ్రెస్ సర్పంచ్



**దమ్మపేట, మహా :** రెండవ విడత జరగనున్న స్థానిక ఎన్నికలకు డిశంబర్ 2 తో నామినేషన్ ప్రక్రియ ఘట్టం ముగిసింది. కాగా మండలం పరిదిలోని మొద్దులగూడెం పంచాయతీ మాత్రం ఏకగ్రీవంగా కాంగ్రెస్ అభ్యర్థిని బేతం రుక్మిణి నియామకం జరిగింది. యస్టీ మహిళ రిజర్వేషన్ కావడంతో రుక్మిణి ని అదృష్టం వరించింది.సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కి ఉపసర్పంచ్ పదవి కేటాయించే విదంగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు. కాగా బిఆర్ఎస్ వర్గీయులలో ఆదిపత్య పోరుతో ,వర్గపోరుతో ఉప సర్పంచ్ పేరును ఖరారు చేయలేదనే సంగతి తెరపైకి రావడంతో పేరు సూచించే విషయంలో సమయాభావం ఏర్పడింది. ఇంతవరకు దాదాపుగా 15 ఏండ్ల ఎన్నికల్లో ప్రపధమంగా ఏక గ్రీవం కావడానికి కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు మోరంపూడి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ నాయకులు దొడ్డా భాస్కరరావు ,బొగ్గం శివకుమార్ లను గ్రామస్థులు అభినందించారు. ఏకగ్రీవంగా పంచాయతీ నిర్ణయం పట్ల స్థానిక అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. దీని వలన ఎన్నికల సంఘం నుండి వచ్చిన పది లక్షల రూపాయల ను గ్రామ పంచాయతీ అభివృద్ధి కి కేటాయించనున్నట్లు గ్రామ పెద్దలు తీర్మానించారు.

# విద్యార్థుల నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు



**ఖమ్మం,మహా:** ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంపు చేయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అత్యున్నత ప్రమాణాలను సాధించి, జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న ఆదర్శ పాఠశాలగా ఎదిగి, జిల్లా విద్యా అభివృద్ధి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకంపాల్గొన్నారు.



# కిష్టారం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థిగా

# నరుకుళ్ళ రాజేశ్వరి ఎన్నిక

**సత్తుపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు దశలలో నిర్వహిస్తున్న పంచాయితీ ఎన్నికలలో భాగంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నరుకుళ్ళ రాజేశ్వరి ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగళ్ళ నరసింహారావు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిష్టారం గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో స్థానం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామంలో అనేక సమస్యలు కేంద్రీకృతమై ఉన్నాయని, సమస్యల పరిష్కారానికి మహిళ సర్పంచ్ గా మహిళ ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో నిర్విరామంగా కృషి చేస్తానని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలు ఓటు హక్కుతో తన పక్షాన నిలవాలని గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని సమస్యల పరిష్కారానికి నాంది పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు నరుకుళ్ళ రవి, గుడ్లూరి రవి, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, తాళ్ల రమేష్, పాలకుర్తి లక్ష్మయ్య అధిక సంఖ్యలో కార్యకర్తల పాల్గొన్నారు









# జాతీయ పులుల గణన పకడ్బందీగా నిర్వహించాలి: ఎఫ్డీఓ మక్సూద్

పినపాక,మహా: జాతీయ పులుల గణనను ప్రత్యక్ష, పరోక్ష పద్ధతిలో పకడ్బందీగా గుర్తించాలని ఎఫ్డీఓ మక్సూద్ సూచించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్లో గల అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వినితో కలిసి సిబ్బందికి అవగాహన కల్పించారు . పులులు, శాఖాహార, మాంసాహార జంతువులను తమ వద్ద గల ప్రత్యే మొబైల్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకొని తద్వారా మ్యాప్ ఏర్పాటు చేసుకుని అవగాహన కల్పించారు. పులుల గణనలో పులి చారలను గుర్తించడం, పాదముద్రలు, మలం, గోళ్లు వంటి ఆధారాలు సేకరించడం, కెమెరా ట్రాప్‌లు ఉపయోగించడం, అటవీ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా ప్రత్యక్ష లెక్కించడం వంటి పద్ధతులు ఉపయోగిస్తామన్నారు. మనిషి వేలి ముద్రల వలె పులుల చారలు ప్రత్యేకంగా ఉండటంతో, ప్రతి పులిని వేరుగా గుర్తించవచ్చన్నారు. పులి పంజా గుర్తులు కూర్చున్నపుడు ఒకవిధంగా, నిలుచున్నపుడు మరోవిధంగా, పరిగెత్తే సమయంలో మరొకలా




ఉంటాయని తెలిపారు.గతంలో ఈ బయ్యారం రేంజ్ పరిధిలో పులి తిరిగిన జిపిఎస్ మ్యాపు ఉందన్నారు.పులుల గణనలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు, జంతు ప్రేమికులు, యువకులు కూడా పాల్గొనవచ్చు అన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి జాతీయ పులుల సంరక్షణ అథారిటీ ద్వారా దేశవ్యాప్తంగా పులుల గణన జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం డిసెంబర్ 17 నుండి 20 వరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లుగా తెలిపారు.2018 గణన ప్రకారం మన దేశంలోని పులుల సంఖ్య 2,461 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు అరుణ, వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.